రాగం : | తాళం : | గానం :

రచన : గిడుగు రాజేశ్వర రావు | సంగీతం : కె. రామాచారి

# 14. అణుఅణువున

ప|| అణువణువున చెప్పలేని పులకింత

మనసులోన చిత్రమైన గిలిగింత........ ||అణు||

చ||1 ఎగసి పడే సాగరాలు మనచుట్టూ వుంటే

ఎత్తయిన హిమాలయాలు ఉత్తరాన కంటే ||అణు||

చ||2 గంగా యమునలు గలగల ప్రవహిస్తూ వుంటే

గౌతమి కృష్ణలు బిలబిల కదలికి పోతుంటే....... ||అణు||

చ||3 వేదగానమిక్కడనే వినిపించిందంటే

అదికావ్యమీ నేలనే అలరిందని వింటే ||అణు||

చ||4 గౌతమ బుద్ధుడు ఇక్కడ విహరించాడంటే

గర్వంగా మన పతాక నిలిచి ఎగురుతుంటే....... ||అణు||

Since 1999